https://vijayamdaily.com

# విజయం


అక్షర సమరానికి నాంది..

పేజీలు : 08

ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం

సోమవారం / ఏప్రిల్ 03 / 2023

https://vijayamdaily.com






స్వంత నిర్ణయమా..? పార్టీ అదేశమా..? మనుసులో మాట... అధినేత చూపించిన బాట..ఇందులో ఏది నిజమో తెలియదు కానీ.. ఎమ్మెల్సీ తాతామధు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయాల్లో హాట్ టాఫిక్ గా మారిపోయాయి.. ఒక వైపు అధినేత కమ్యూనిస్టులతో దోస్తి కడుతుంటే.. మరో వైపు పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు కుస్తిపడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.. బహిరంగ వ్యాఖ్యలు చేయడమే కాకుండా ఒకరినోకరు సహాయం చేసుకుంటున్నట్లుగా ప్రకటనలు చేస్తుండటంతో ప్రస్తుతం రాజకీయాల్లో పుల్ బ్రేకింగ్ న్యూస్ గా మారింది.. ఇంతకి తాతామధు ఏమన్నడు.. తుమ్మల, తమ్మినేని వర్గీయులు ఎందుకు అంతర్మథనంలో పడిపోయారో..? తెలుసుకోవాలంటే ఈ కథనంను పూర్తిగా చదవండి:

# 'పాలేరు'లో ముదురుతున్న దోస్తుల లొల్లి

- దోస్తుల వనంలో గుచ్చుకుంటున్న 'గులాబీ' ముళ్లు
- అక్కడ దోస్తి.. ఇక్కడ కుస్తి
- 'బీఆర్ఎస్'లో టిక్కెట్ వార్
- కందాళలకు టిక్కెట్ ఖాయమంటు సంచలన వ్యాఖ్యలు చేసిన తాతామధు
- టిక్కెట్ రేసులో కందాళ, తుమ్మల, తమ్మినేని
- తాతామధు ప్రకటనతో అవాక్కైన తుమ్మల, తమ్మినేని అనుచరులు

2లో..

# ఎన్నికల క్షేత్రంలో ప్రధాన భూమిక వహించాలి



ఖమ్మం, ఏప్రిల్ 2(విజయం న్యూస్):
ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త తెలంగాణా ఉద్యమ స్పూర్తితో రానున్న ఎన్నికల క్షేత్రంలో క్రియాశీలక భూమిక నిర్వర్తించాలని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం ఎంపీ నామ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుడిగాలిలా పర్యటించారు. ఈ సందర్భంగా వైరా, చంద్రుగొండ, ఎర్రుపాలెం లలో జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశాల్లో

- కార్యకర్తలే బీఆర్ఎస్ బలమైన పునాది
- అభివృద్ధి ని ప్రజల్లోకి తీసికెళ్లాలి
- మాయ, మోసపు మాటలు చెప్పే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలి
- తెలంగాణా పై కేంద్రం కక్ష
- విభజన హామీలు విస్మరించారు
- ఆత్మీయ సమావేశాల్లో వెల్లివిరిసిన ఉత్సాహం
- ఆత్మీయ సమావేశాల్లో బీఆరఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రసంగం

3లో..



4లో..

# సరిలేరు పొంగులేటికెవ్వరు..!

- గ్రూప్-1 పరీక్ష రద్దుతో ఒత్తిడికి లోనైన వికలాంగ నిరుద్యోగ యువతికి మాజీ ఎంపీ చేయూత
- రూ. 25వేలు ఆర్థిక సాయం
- నిరుద్యోగులందరికీ అండగా ఉంటానని హామీ

(భద్రాచలం-విజయం న్యూస్):
హామీ ఇవ్వడమే కాదు.. ఇచ్చిన హామీని నిల బెట్టుకోవడంలో పొంగులేటికి ఎవరూ సరిలేరనేది మరో మారు నిరూపితమైంది. ఇటీవల జరుగుతున్న వరుస ఆత్మీయ సమ్మేళనాలతో పాటు రైట్ ఛాయిస్

# రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం

- బీజేపి,బీఆర్ఎస్ ప్రభుత్వాలకు గిరిజనులపై ప్రేమ లేదు
- ఇందిరమ్మ రాజ్యం కావాలంటే కాంగ్రెస్ పాలన రావాలి
- హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు


2లో..


# 'పాలేరు'లో ముదురుతున్న దోస్తుల లొల్లి

(కూసుమంచి-విజయంన్యూస్)

పాలేరు నియోజకవర్గంలో టిక్కెట్ వార్ కొనసాగుతోంది.. దోస్తుల మధ్య లొల్లి పీక్ దశకు చేరుకుంటోంది.. జతకట్టాల్సిన చేతులు.. వేలెత్తి చూపించుకునే దశకు చేరకుంటోంది.. ఒకరిపై ఒకరు బహిరంగంగానే ఆరోపణలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది.. అధినేత ఆదేశించించిన అంశాలను అమలు చేయాల్సిన జిల్లా అధ్యక్షుడు తాతామధు చేసిన ప్రకటనతో పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో లొల్లి మరింత జఠిలమైంది.. అంతా అయిపోయింది..కలిసి పనిచేసే సమయం వచ్చిందనుకుంటున్న తరుణంలో తాతామధు వ్యాఖ్యలతో దోస్తుల వనంలో గులాబీ ముళ్లు గుచ్చుకుంటున్నపరిస్థితి ఏర్పడింది. దీంతో ఎర్రదండులో కలవరం షూరు అయ్యింది.. గులాబీ వనంలో గందరగోళం ప్రారంభమైంది.. కార్యకర్తలు, పార్టీ నాయులు ఆయోమయంలో పడిపోయారు.

పూర్తి వివరాల్లోకి వెళ్తే తెలంగాణ రాష్ట్రంలోనే హాట్ టాఫిక్ గా మారిన నియోజకవర్గం 'పాలేరు' నియోజకవర్గం. జనరల్ స్థానమైన ఈ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అన్ని పార్టీల నుంచి ఆశావాహులు ఎక్కువైయ్యారు. అధికారపార్టీ నుంచి ప్రతిపక్ష, విపక్ష పార్టీలు సైతం పోటీ చేసేందుకు మక్కువ చూపుతున్నారు. ఇప్పటికే అధికార పార్టీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఉండగా, అదే పార్టీ బీఆర్ఎస్ నుంచి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, పాలేరు నియోజకవర్గానికి చెందిన ఓ కీలక నాయకుడు కూడా ఎమ్మెల్యే టిక్కెట్ ను ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆయన ఇటీవలే ఎక్కువగా గ్రామాల్లో తిరుగుతూ కార్యకర్తలను, నాయకులను తనవైపు తిప్పుకునేందుకు ప్రయత్నంచేస్తున్నారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీ పొత్తుకు సై అన్న సీపీఎం పార్టీ నుంచి తమ్మినేని వీరభద్రం, పోతినని సుదర్శన్ రావుల్లో ఎవరో ఒకరు పోటీ చేసే అవకాశం ఉంది.. అందులో భాగంగానే సీపీఎం పార్టీ ఇప్పటి నుంచే కసర్తతు చేస్తోంది. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ నుంచి రాయల నాగేశ్వరరావు, రామసహాయం మాదవిరెడ్డి, మద్దిశ్రీనివాస్ రెడ్డిలు ఆశావాహులు ఉండగా, జలగం వెంకట్రావ్, జలగం ప్రసాద్ రావు, రఘురాం రెడ్డి పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇక పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాలేరు వైపు వచ్చే అవకాశం కనిస్తోంది. ఇదిలా ఉంటే ప్రధాన అభ్యర్థిగా వైఎస్ షర్మిళ పాలేరు నుంచే పోటీకి సై అంటున్నారు. బీజేపీ నుంచి ప్రస్తుతం కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీఎస్పీ నుంచి అల్లిక వెంకటేశ్వరారవు పోటీలో ఉండే అవకాశం ఉంది.







### బీఆర్ఎస్‌లో టిక్కెట్ లొల్లి

పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో టిక్కెట్ లొల్లి షూరు అయ్యింది. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచిన కందాళ ఉపేందర్ రెడ్డి రాజకీయ పరిణామాల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీకి వెళ్లగా ఆయన ఆ పార్టీ నుంచి టిక్కెట్ కావాలని పట్టుపడుతున్నారు. 2018 ఎన్నికలకంటే ముందు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావుమరో సారి పోటీ చేయాలని ధ్రుఢ సంకల్పంతో ఉన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నమో అక్కడే ఎతకాలి అన్నట్లుగా ఎక్కడైతే ఓటమి చెందదామో అక్కడ నుంచే పోటీ చేసి కందాళ ఉపేందర్ రెడ్డిని ఓడించాలని తుమ్మల నాగేశ్వరరావు డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. ఇదే విషయాన్ని అనేక సార్లు మీడియాలో స్పష్టంగా వివరించారు తుమ్మల నాగేశ్వరరావు. అలాగే సీఎం కేసీఆర్ నాకు మాటిచ్చారు. కచ్చితంగా టిక్కెట్ వస్తుందని తుమ్మల నాగేశ్వరావు బల్లా గుద్ది చెబుతున్నారు. దీంతో కందాళ వర్సెస్ తుమ్మల గా నియోజకవర్గంలో మారిపోయింది. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క'పాలేరు'లో ముదురుతున్న దోస్తుల లొల్లి ఆయోమయానికి గురవుతున్నారు.

### కందాళకే టిక్కెట్ అని అంటున్న మంత్రి, ఎమ్మెల్సీలు

పాలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ కచ్చితంగా కందాళకే వస్తుందని ఇటీవలే పాలేరు నియోజకవర్గంలో పర్యటించిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సభావేదిక సాక్షిగా కందాళకే టిక్కెట్ వస్తుంది, మళ్లి గెలిచేది కందాళనే అందులో డౌటే లేదన్నారు. దీంతో అప్పుడు మంత్రి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఆ తరువాత ఇటీవలే సీపీఎం చేపట్టి చైతన్య యాత్రకు హాజరైన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి టిక్కెట్ నాకే వస్తుంది. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ మాటిచ్చిండని చెప్పడంతో ఆ వ్యాఖ్యలు పెద్ద దుమారమే లేపాయి. అదే సమయంలో మరో వైపు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావును వెంటవేసుకుని సీఎం కేసీఆర్ ఇతర రాష్ట్రాల్లో, మన రాష్ట్రంలో హెలికాప్టర్లో తిరుగుతున్నాడు. కచ్చితంగా నాకు సీఎం కేసీఆర్ పై నమ్మకం ఉంది.. నాకే టిక్కెట్ వస్తుందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెబుతున్నాడు. ఈ తరుణంలో తాతా మధు చేసిన వ్యాఖ్యలు సంచలనమైయ్యాయి. ప్రస్తుతం జీళ్లచెరువు గ్రామంలో జరిగిన కార్యక్రమానికి అతిథులుగా హాజరైన తాతామధు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టికే పాలేరు ఎమ్మెల్యే టిక్కెట్ వస్తుందని, అందరు కలిసి సేవకుడ్ని గెలిపించాల్సిన బాధ్యత మీదేనని ప్రజలను కోరారు. దీంతో ఒక్కసారిగా తుమ్మల నాగేశ్వరరావు అనుచరుల్లో కలవరం మొదలైంది. అంతే కాకుండా సీపీఎం పార్టీ నేతల్లో కూడా భయాందోళన నెలకొంది. తాతామధు చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్రంలో హాట్ టాఫిక్ మారాయి. ఎక్కడ సోషల్ మీడియాలో చూసిన, ఏ టీవీ, ఏ పేపర్లో చూసిన ఎమ్మెల్సీ తాతామధు చేసిన వ్యాఖ్యలు పదేపదే రిపిట్ అవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.. అయితే తాతామధుసూదన్ చేసిన వ్యాఖ్యలతో తుమ్మల నాగేశ్వరరావు అనుచరులు, సీపీఎం పార్టీ నాయకులు అవాక్కైనట్లు తెలుస్తోంది. తాతామధు చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమా..? లేదంటే పార్టీ అదిష్టానం వాళ్లకు ఏదైనా ఆదేశాలు ఇచ్చారా..? అనే విషయంపై తుమ్మల, తమ్మినేని అనుచరులు పూర్తి వివరాలను తెలుసుకునే పనిలో పడ్డారు.

### అక్కడ దోస్తి..ఇక్కడ కుస్తి

మునుగోడు ఎన్నికల పుణ్యామా అని కమ్యూనిస్టులతొ దోస్తి కట్టిన సీఎం కేసీఆర్ ఆ తరువాత కూడా రాబోయే ఎన్నికల్లో కలిసి పోటీ చేసేందుకు పూర్తి స్థాయి అంగీకారం చేసుకున్నారు. అందులో భాగంగానే సీఎం కేసీఆర్ ఎక్కడ చూసిన సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులతో కలిసి పర్యటన చేస్తున్నారు. సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులతో దోస్తిగా ఉంటున్నారు. అయితే అదే కమ్యూనిస్టులు బలంగా ఉన్న ఖమ్మం జిల్లాలో మాత్రం బీఆర్ఎస్ నేతలు, ఎమ్మెల్యేలు కమ్యూనిస్టులతో కుస్తిపడుతున్నారు. కమ్యూనిస్టులకు ఓట్లు రాలవని, వాళ్లకు ఓట్లేసేవారే లేరని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేస్తే, సీపీఎం పార్టీతో పొత్తు ఉన్న పాలేరు టిక్కెట్ కందాళ ఉపేందర్ రెడ్డికేనంటూ ఎమ్మెల్సీ తాతామధుసూదన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో కమ్యూనిస్టులతో బీఆర్ఎస్ అదినేత దోసికట్టి తిరుగుతుంటే, పాలేరు నియోజకవర్గంలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఫలితంగా పాలేరు నియోజకవర్గంలోని బీఆర్ఎస్, సీపీఎం పార్టీల దోస్తుల్లో టిక్కెట్ వార్ మొదలైనట్లే కనిపిస్తోంది. మరీ ఈ రెండు పార్టీల టిక్కెట్ వార్ విషయంలో సీఎం కేసీఆర్ కల్పించుకుని చక్కబెడతారో..? లేదంటే ఈ వార్ వీడిపోయే వరకు కొనసాగుతుందో చూడాల్సిందే..?

### కమ్యూనిస్టులకు నూకలు చెల్లాయి: కందాళ

పాలేరు టిక్కెట్ ను సీపీఎం పార్టీ ఆశీస్తుండగా ఆ టిక్కెట్ రేసులో ఉన్న కందాళ ఉపేందర్ రెడ్డి కమ్యూనిస్టులపై బహిరంగంగానే విమ్మర్శలు చేస్తున్నారు. కమ్యూనిస్టులకు నూకలు చెల్లాయని, ఆ పార్టీకి ఓట్లు రాలవు అంటూ విమ్మర్శలు చేశారు. అంతే కాకుండా రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేసేది చేసేదే అంటూ ఖరాకండిగా చెప్పేశారు. నేను కచ్చితంగా పోటీ చేస్తున్నానని, ప్రజలందరు నన్ను ఆశీర్వదించాలని కందాళ ఉపేందర్ రెడ్డి ప్రజలను కోరారు.

### తాతామధు సంచలన వ్యాఖ్యలు

మరో వైపు తాతామధు సూదన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. జీళ్ళచెరువులో జరిగిన ఎద్దుల పంద్యాల ముగింపు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ తాతామధుసూదన్ కందాళ ఉపేందర్ రెడ్డికి టిక్కెట్ వస్తుందని ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ పోటీలో ఉంటుంది, బీఆర్ఎస్ పార్టీ అధినేత మాటిచ్చారని కుండబద్దలు కొట్టినట్లు మాట్లాడారు. కందాళ ఉపేందర్ రెడ్డి ప్రజా సేవకుడని, అలాంటి వారికి టిక్కెట్ ఇవ్వకుంటా ఉంటామా..? అని అన్నారు. దీంతో ఈ వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది.

### కచ్చితంగా పాలేరు నుంచి పోటీ చేస్తా : తమ్మినేని

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ఓ టీవీ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సంచలన వ్యాఖ్యలు చేశారు. పాలేరు టిక్కెట్ లో సీపీఎం పార్టీ పోటీ చేయాలని భావిస్తుందన్నారు. సీపీఎం పార్టీతో పొత్తు పెట్టుకున్న బీఆర్ఎస్ పార్టీకి టిక్కెట్ల లొల్లి రాదేమోనని, కచ్చితంగా మేము అడిగి సీట్లు ఇస్తారనే అనుకుంటున్నామని తమ్మినేని వీరభద్రం సంచలన వ్యాఖ్యలు చేశారు. మేము అడిగే సీట్లలో పాలేరు ప్రథమ ప్లేస్ లో ఉందని, పాలేరు ఇవ్వాలని గట్టిఫైట్ చేయాల్సి వస్తుందన్నారు. పార్టీ అదేశిస్తే కచ్చితంగా పోటీ చేస్తానని తమ్మినేని వీరభద్రం మనసులో మాట మీడియాకు చెప్పేశారు.

### పాలేరులో మరోసారి గెలవడమే లక్ష్యం: తుమ్మల

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. సత్తుపల్లిలో జరిగిన ఆత్మీయ సమ్మెళనం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం అభివద్ధి విషయంలో అద్భుతంగా చేశానని అన్నారు. సీఎం కేసీఆర్ నాకు టిక్కెట్ ఇస్తారనే నమ్మకంతో ఉన్నానని అన్నారు. కచ్చితంగా పోటీ చేస్తున్ననని తెల్చి చెప్పారు.

## రైతు క్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం



(తిరుమలాయపాలెం-విజయంన్యూస్)

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం చింతల్ తండా గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర లో భాగంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు గడప గడపకు వెళ్తు హత్ సే హత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ అమలు చేయడంతో పాటు అందరికీ పక్కా గృహాలు నిర్మించడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. గతంలో కూడా ఆరోగ్య శ్రీని, పక్కా గ్రుహాలను నిర్మించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్ అందించి ఆదుకున్నది ఘనత కాంగ్రెస్ పార్టీదేన్నాను. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, అధికారం కోసం చేసిన మోసపూరిత హామీలను ప్రజలకు వివరించి, రాహుల్ గాంధీ గారి సందేశం ఉన్న కరపత్రాలను అందించి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలియజేసారు. ముఖ్యంగా రైతుల కోసం రూపొందించిన వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి వివరించి రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు.

# ఎన్నికల క్షేత్రంలో ప్రధాన భూమిక వహించాలి



## మొదటి పేజీ తరువాయి..

ముఖ్య అతిథిగా పాల్గొని, కేసీఆర్ ఆదేశాల మేరకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 8 ఏళ్లలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అనూహ్యమైన అద్భుత అభివృద్ధి జరిగిందని, ప్రతి కుటుంబం, వ్యక్తి ఏదో రూపంలో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందడం జరిగిందన్నారు.సంక్షేమం, అభివృద్ధి ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, చైతన్యం చేయాలన్నారు. ఓటు అడిగే హక్కు బీఆర్ఎస్ కు మాత్రమే ఉందని, ఇంటింటికి వెళ్లి, కుటుంబాలతో మమేకమై కేసీఆర్ కు మరింత అండగా ఉండాలన్నారు. మాయ, మోసపు మాటలు చెప్పే వారి గురించి ,మరింత అప్రమత్తమై ఎదుర్కోవాలన్నారు.

## వైరాలో..

కేంద్ర ప్రభుత్వం తెలంగాణా పై కక్ష గట్టి తెలంగాణా ప్రజల్ని చిన్న చూపు చూస్తోందని వైరాలో జరిగిన బీఆర్ఎస్



పార్టీ ఆత్మీయ సమావేశంలో కేంద్రంపై నామ నాగేశ్వరరావు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎమ్మెల్యే రాములు నాయక్ తో కలసి పాల్గొన్న ఈ సమావేశానికి హాజరైన నామ మాట్లాడారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రాకుండా కేంద్రం కావాలనే తెలంగాణా అభివృద్ధిని అడ్డుకుంటుందని దుయ్య బట్టారు.రాష్ట్రానికి చెందిన బీజేపీ కేంద్ర మంత్రి, ఎంపీ రాష్ట్రానికి ఏమి చేయకుండా, రాష్ట్రం గురించి పార్లమెంటులో ఏమీ మాట్లాడకుండా ఇక్కడకొచ్చి మాయ, మోసపు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. అటువంటి వారి మాయ మాటలను నమ్మి మోసపోవద్దని అన్నారు. కేసీఆర్ వల్ల పంచాయతీ నుంచి పార్లమెంట్ దాక 90 శాతం పదవులు అనుభ విస్తున్నామని అన్నారు. 8 ఏళ్లలో దేశంలో ఎక్కడా జరగని సంక్షేమం, అభివృద్ధి తెలంగాణాలో జరిగిందన్నారు. అన్నింటా నేడు తెలంగాణా నెంబర్ వన్ గా ఉందన్నారు. అందుకే దేశ ప్రజలు మన నాయకుడు కేసీఆర్ నాయకత్వాన్ని కోరు కుంటుందని తెలిపారు.వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వ మేనని, అందులో ఎవరికీ ఎటువంటి అనుమానం అక్కర్లేదన్నారు. రాబోయే రోజుల్లో కేసీఆర్ కు అన్ని విధాలా అండగా ఉండి , మూడోసారి మంచి మెజార్టీతో సీఎం గా గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణా రాకముందు తెలంగాణా ఎట్లుంది... ఈ 8 ఏళ్లలో ఎంత అభివృద్ధి సాధించిందో మన కళ్ళ ముందు ప్రత్యక్షంగా కనిపిస్తుందని అన్నారు. తెలంగాణ రాకముందు తాగు, సాగు నీరు, కరెంట్, అభివృద్ధి లేక అల్లాడిపోయిన తెలంగాణా ను కేసీఆర్ దేశంలోనే టాప్ గా ఉంచారని అన్నారు.అందుకే నేడు ప్రతి గుమ్మానికి ,ఇంటికి ఏదో ఒక సంక్షేమ పథకం అందుతుందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రభుత్వ పథకాలను ఇంటింటి కెళ్లి ప్రచారం చేయాలని నామ నాగేశ్వరరావుపిలుపునిచ్చారు.

## - చంద్రుగొండలో....

చంద్రుగొండలో జరిగిన ఆత్మీయ సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఎన్నికల్లో అశ్వారావుపేట నియో జకవర్గంలో నాకు మంచి మెజారిటీ ఇచ్చారు...రాబోయే ఎన్నికల్లో ఆ రికార్డును తిరగరాయాలని అన్నారు.ప్రజా సేవలోనే ఎనలేని తృప్తి ఉందని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నానని , ఏ ఇబ్బంది వచ్చినా నా ఇంటి తలుపులు ఎప్పుడూ ప్రజల కోసం తెరిచే ఉంటాయని, నేరుగా వచ్చి కలిసి సమస్యలను చెప్పుకోవచ్చని స్పష్టం చేశారు. కేసిఆర్ చారిత్రక పురుషుడని, ఆయన వల్లనే మనకు ఈ గౌరవం దక్కిందని అన్నారు. పార్టీలకతీతంగా అభివృద్ధి పథకాలను అందజేస్తున్నారని చెప్పారు .ఆ పార్టీ ఈ పార్టీ అని తేడా లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. పక్కనే ఉన్న కర్ణాటక ,మహారాష్ట్ర, ఒరిస్సా రాష్ట్రాల సరిహద్దు గ్రామాల ప్రజలు తెలంగాణలో మాదిరిగా తమకు సంక్షేమ పథకాలను అమలు చేయాలని అక్కడి ప్రభుత్వాలను కోరుతున్నారని, లేదంటే తమల్ని తెలంగాణలో కలపాలని అడుగుతున్నారంటే తెలంగాణలో ఏ స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయో అర్థమవుతుందన్నారు. తెలంగాణ అంటే చిన్నచూపు చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.పార్లమెంట్లో అనేక విషయాలు ప్రస్తావించానని, కానీ కేంద్ర ప్రభుత్వం కావాలనే తెలంగాణపై కక్ష గట్టిందని చెప్పారు. విభజన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా అడ్డు పడుతుందని అన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ,గిరిజన యూనివర్సిటీ, తదితర విభజన హామీలు అమలు చేయలేదని చెప్పారు .నిధులు ఇవ్వడం లేదన్నారు.అందరం అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటూ రాబోయే కాలంలో పార్టీ గెలుపునకు ప్రజా క్షేత్రంలోకి వెళ్లి సంక్షేమ పథకాల గురించి ప్రజలను చైతన్యం చేసి పార్టీ అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించు కోవాలని కోరారు .తెలంగాణ రాక ముందు పరిస్థితి ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉందో మనందరికి తెలిసిందే నని చెప్పారు .ఈ మధ్య అకాల వర్షాలు కురిస్తే ఎకరాకు పదివేల రూపాయలు ఇచ్చిన ఘనత ఒక్క కేసీఆర్ కు మాత్రమే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా ఇలా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. దేశంలో పలు రాష్ట్రాల్లో భూగర్భ జలాలు పడిపోయాయని , కేవలం మన తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పథకాల వల్ల భూగర్భ జలాలు ఎగిసి పడుతున్నాయని చెప్పారు .రానున్నది బీఆర్ ఎస్ ప్రభుత్వ మేనని నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు.



## - ఎర్రుపాలెంలో

ఎర్రుపాలెంలో జరిగిన పార్టీ ఆత్మీయ సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ...అన్నదమ్ముల్లా అందరం ఎన్నికల కోసం కలిసి పని చేద్దాం.... మీ వెనుక మేమంతా ఉన్నాం... మనందరి వెనుక మన బ్రహ్మాండ నాయకుడు కేసీఆర్ ఉన్నారు.. అన్నింటా బీఆర్ఎస్ దే విజయమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ దేశానికే దిక్చుచిగా మారిందన్నారు.రైతన్నల కోసం కేసీఆర్ అన్నింటా అగ్రస్థానం ఇచ్చారన్నారు. రైతు బంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలు దేశంలోనే అద్భుతాలన్నారు. ఒక్క రైతు బంధు ద్వారా రాష్ట్రంలో 65 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. ఒక్క ఖమ్మం జిల్లాలో 50 వేల కోట్లకు పైగా అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. రానున్న రోజుల్లో సీతారామ ప్రాజెక్టు పూర్తి ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుందని నామ పేర్కొన్నారు. దేశంలోనే తెలంగాణ లో భూగర్భ జలాలు పైనే ఉండటం రైతుల అదృష్టమన్నారు. గతంలో బోర్లు పడక, అప్పులపాలై ఆత్మహత్య లు చేసుకునే పరిస్థితి ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. పుష్కలంగా నీళ్లు, పంటలు అన్నారు. ఇంటింటికి మంచి నీళ్ళు ఇస్తున్న రాష్ట్రమేది అని తాను పార్లమెంట్ లో కేంద్రాన్ని ప్రశ్నిస్తే తెలంగాణా అని కేంద్రం సమాధానం ఇచ్చిందని గుర్తు చేశారు. మరో వైపు తెలంగాణ పథకాలను కేంద్రం కాపీ కొడుతుందన్నారు. ఇంకో వైపు కక్ష గట్టి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, నిధులు రాకుండా అడ్డుకుంటున్నదని అన్నారు. వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టాలని చూస్తే కేసీఆర్ ఆదేశాల మేరకు పార్లమెంట్ లో అడ్డుకోవడంతో వెనక్కి తగ్గిందని నామ అన్నారు.ఈ సమావేశాల్లో వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ , అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్సీ, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు, జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు , జిల్లా ఎం టెలికం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్, భార్గవ్ తదితరులు తో పాటు వైరా, చంద్రుగొండ, ఎర్రుపాలెం మండలాల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## - జమలాపురంలో నామ పూజలు

ఈ సందర్భంగా జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఎంపీ నామ నాగేశ్వరరావు, బండి పార్థసారథి రెడ్డి, తాతా మధు, లింగాల కమలరాజు, కొండబాల ,నల్లమల తదితరులు పాల్గొన్నారు.

## - ఉప్పొంగిన ఉత్సాహం

ఆత్మీయ సమావేశాల్లో కార్యకర్తలు, నాయకులు, ప్రజా ప్రతినిధుల్లో సరికొత్త ఉత్సాహం ఉప్పొంగింది. నూతన చైతన్యం వెల్లివిరిసింది. ప్రతి చోట పెద్ద ఎత్తున సమీకృతమై ఎంపీ నామ నాగేశ్వరరావు కు సాదర ఘన స్వాగతం పలికారు. తమ ప్రాంతానికి వచ్చిన నేత నామ నాగేశ్వరరావు కు ప్రేమ,అభిమానంతో శాలువా లతో సన్మానం చేసి, అభిమానం చాటుకున్నారు. వైరా, చంద్రుగొండ, ఎర్రుపాలెం లో నామ ప్రసంగం ఆద్యంతం కార్యకర్తలను ఆలోచింపజేసింది. సమావేశాల అనంతరం నామ తో సెల్ఫీలు దిగి అభిమానం పంచుకోవడం గమనార్హం.






## అంతర్జాతీయ కరాటే పోటీల్లో స్వర్ణపతక విజేత బచ్చు సునీత్ గుప్తాను సన్మానించిన మానవతారాయ్

**సత్తుపల్లి ఏప్రిల్ 2 (విజయం న్యూస్):**

సత్తుపల్లి మానవతారాయ్ క్యాంప్ కార్యాలయం గోవాలో ఇటీవల జరిగిన ఏషియన్ ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో స్వర్ణపతకం సాధించిన సత్తుపల్లి మసీదు రోడ్డుకి చెందిన బచ్చు చిన్న వెంకటేశ్వరరావు- లక్ష్మి భహని దంపతులు కుమారుడు బచ్చు సునీత్ గుప్తాను తన క్యాంప్ కార్యాలయం లో ఆదివారం మద్యాహ్నం శాలువతో ఘన సన్మానం చేసి అభినందించిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతారాయ్.ఈ సందర్భంగా మానవతారాయ్ మాట్లాడుతూ,సునీత్ గుప్తా భవిష్యత్తులో మరిన్ని స్వర్ణపతకాలు సాధించి భారతదేశానికి, మన రాష్ట్రానికి సత్తుపల్లి కి పేరు ప్రఖ్యాతులు తేవాలని అభిలషించారు.ఈ కార్యక్రమం లో ఐ.ఎన్.టి.యు.సి సెంట్రల్ కౌన్సిల్ సెక్రెటరీ రావి నాగేశ్వరరావు,సత్తుపల్లి మాజీ ఎంపిటీసి ఐ.కృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కంభంపాటి కాంతారావు, కొమ్మెపల్లి బాజి,వరపర్ల అనీల్, రహ్మాన్, ఖాదర్,మారేష్ తదితరులు పాల్గొన్నారు.



## సుర్దేపల్లిలో కబడ్డీ పోటీలను ప్రారంభించిన రాయల

### కబడ్డి ఆడి అలరించిన కాంగ్రెస్ నేతలు

**(నేలకొండపల్లి/కూసుమంచి-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సుర్ధేపల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం,నల్లగోండ జిల్లాల కబడ్డీ టోర్నమెంట్ ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు,కబడ్డీ ఆడుతూ క్రీడాకారులను ఉత్సహ పరిచారు. నేలకొండపల్లి మరియు అంబేద్కర్ యూత్ మద్య జరుగుతున్న మ్యాచ్‌ను తిలకించారు. ఈ కార్యక్రమంలో సుర్ధేపల్లి గ్రామ సర్పంచ్ తోళ్ల వెంకటేశ్వర్లు,పాలేరునియోజవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు,ఖమ్మం జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షలు బోయిన వేణు,పాలేరు నియోజక వర్గం సెల్ నాయకులు సురేపల్లీ రవి, తోళ్ళ వీరబాబు నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్టా సైది రెడ్డి, తోళ్ళ గురువయ్య,లక్ష్మి నారాయణ,నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,యతకుల శ్రీనాథ్,పగడికత్తుల సుదర్శన్, ధనవతు సంతోష్,లంజపల్లి వీరబాబు,గొర్రె మహిత్ తదితరులు పాల్గొన్నారు..

## సరిలేరు పొంగులేటికెవ్వరు..!

(మొదటిపేజీ తరువాయి..)

అకాడమీ ఆధ్వర్యంలో పలుమార్లు నిర్వహించిన నిరుద్యోగ యువత అవగాహన సదస్సుల్లోనూ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన నిరుద్యోగ యువతీ, యువకులకు అండగా ఉంటానని చెబుతూ వస్తున్నారు. చెప్పడమే కాదు తాజాగా అది నిజమని నిరూపించి చూపించారు. భద్రాచలానికి చెందిన భవానీ అనే వికలాంగ నిరుద్యోగ యువతి ఇటీవల గ్రూప్ -1 పరీక్ష రాసింది. పేపరు లీకేజీ వ్యవహారం కారణంగా ప్రభుత్వం ఆ పరీక్షను రద్దు చేసిన విషయం విధితమే. ఈ క్రమంలో సదరు వికలాంగ యువతీ ఒత్తిడికి లోనైంది. నెలలు తరబడి కష్టపడి చదివి రాసిన పరీక్షను రద్దుచేయడంతో తనకు ఇక ప్రభుత్వ ఉద్యోగం రాదేమోనని... కుటుంబానికి అండగా ఉండలేనేమోనని ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంది. ఈ క్రమంలో విషయం తెలుసుకున్న ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం రాత్రి నేరుగా ఆ యువతి ఇంటికి వెళ్లారు. తనకి తన కుటంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తక్షణ సాయంగా రూ.25 వేలను అందజేసి ఆ యువతిలో మనోధైర్యం నింపారు. తనకే కాదు... తన లాంటి వేలాది మంది నిరుద్యోగులకు అండగా ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు నిరుద్యోగ యువతీ, యువకులకు పొంగులేటి భరోసా ఇచ్చారు.

# పదోతరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

### ఐటీడీఏ పీఏ గౌతమ్

**భద్రాచలం,ఏప్రిల్ 2(విజయంన్యూస్)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో, గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు వారికి పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు మూడవ తేదీ నుండి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ మరియు విజయోస్తు శుభాకాంక్షలు తెలుపుతూ, అభినందిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతం పొట్రు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులు తప్పకుండా నేను చెప్పే ఈ సూత్రాన్ని పాటిస్తే 10 బై 10 రిజల్ట్ తో పాటు మీరు అనుకున్నది తప్పకుండా సాధిస్తారని ఆయన అన్నారు. ప్రతిరోజు రాత్రిపూట పది గంటల వరకు చదవండి, తెల్లవారుజామున 4 గంటల 30 నిమిషాలకు నిద్ర లేవండి, మనసులో ఆందోళన పెట్టుకోకుండా ప్రశాంతంగా ఉండండి, ఎట్టి పరిస్థితులలోనూ రాత్రిపూట నిద్ర భంగం కానివ్వకండి, ఉదయం 4.30 నుండి 6.30 వరకు చదవండి, ఒక అరగంట విశ్రాంతి తీసుకోండి, అరగంట కాలకృత్యాలకు, స్నానానికి కేటాయించండి,



తర్వాత పుస్తకం మెయిన్ పాయింట్స్ తిరగేయండి, పౌష్టికాహారం లైట్ గా తీసుకోండి, ఉదయం 8.30 కల్లా దూరం వారు, 8.45 దగ్గర వారు పరీక్షకు బయలుదేరండి, 8.50 కల్లా పరీక్షా కేంద్రానికి చేరుకోండి, ప్రశాంతంగా పరీక్ష హాల్లోకి వెళ్ళండి, ఉపాధ్యాయులు ఇన్విజ్ లెటర్స్ చెప్పే సూచనలు గమనించండి, జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి, ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి, బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి, తప్పులు, కొట్టివేతలు లేకుండా వ్రాయండి, రాసేటప్పుడు, ప్రశ్న నెంబర్, సెక్షన్ రాయండి, జవాబు అవ్వగానే గీత కొట్టండి, మరొక ప్రశ్నకు ఉపక్రమించండి, ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా వ్రాయండి, చివరకు, తెలియని ప్రశ్నలు, ఛాయస్ ట్రై చేయండి, గుర్తు రాకపోతే తలని ఎడమవైపు తిప్పి ఆలోచించండి, చివరి 15 నిమిషాలు రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి, తప్పులు ,ప్రశ్న నెంబర్లు సరి చూడండి, బిట్ పేపర్ ఇవ్వగానే దారంతో కట్టండి, ముందు తెలిసినవి వ్రాసి, చివరగా ఆలోచించి అసలు ఏదీ వదలకుండా పూర్తి చేయండి, వార్నింగ్ బెల్ కొట్టిన లేవకండి, అన్ని పరిశీలించాక తృప్తిగా బయటకు రండి, నేరుగా ఇంటికి వెళ్లి లంచ్ చేసి, ఒక గంట నిద్రించండి, తర్వాత రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్యలో 15 నిమిషాలు గ్యాప్ ఇస్తూ చదవండి, బొమ్మలు, మ్యాప్, గ్రాఫ్ పేపర్ మీద పెన్ ఉపయోగించకండి, బుద్ధిమంతులుగా మసలండి, కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి, చక్కని విజయాన్ని అందుకొని మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని, అమ్మ, నాన్నలను మీకు సంబంధించిన ఏటీడీవోలను, ఏసీ ఎం ఓ లను, మీ యొక్క టీచర్లను సంతోషపెట్టి మీరు తప్పకుండా పరీక్షలలో విజయం సాధిస్తారని ఆ దిశగా మిమ్మల్ని దీవిస్తూ మరి ఒకసారి విజయోస్తు ఆల్ ది బెస్ట్ తెలుపుతున్నాను.

## ఖమ్మంలో ఘనంగా సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలు

**ఖమ్మం, ఏప్రిల్ 2(విజయంన్యూస్):**



సర్వాయి పాపన్న 313 వర్ధంతి ని పురస్కరించుకుని ఆదివారం లకారం ట్యాంక్ బండ్ వద్ద నున్న సర్వాయి పాపన్న విగ్రహానికి అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం సర్వాయి పాపన్న వర్ధంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. పాపన్న పోరాట పటిమను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. బహుజన రాజ్యం కోరకు గోల్కోండ కోటను అధిరోహించి గోల్కోండ సింహసనాన్ని వశపరుచుకున్న బడుగు బలహీన వర్గాల నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని గుర్తు చేసారు. ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న ను ఆదర్శంగా తీసుకోని వారి ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. .ఈ కార్యక్రమంలో బి. సి. సంక్షేమ అధికారి జ్యోతి, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, బిసి సంఘాల నాయకులు కత్తి నెహ్రు, అమరనేని వెంకన్న, లింగాల రవికుమార్, సుగుణరావు, లింగయ్య, అంజయ్య, శ్రీనివాసరావు, రామారావు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన 10వ తరగతి గురుకుల విద్యార్థిని - పరామర్శించిన పి.పి.ఎల్.రాష్ట్ర ఉపాధ్యక్షుడు పప్పుల రమణ

**ఖమ్మం/వైరా ఏప్రిల్ 02 (విజయం న్యూస్)**



ఖమ్మం జిల్లా వైరా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కడారి దీప్తి తోటి విద్యార్థుల వేదింపులు తట్టుకోలేక అందుబాటులో ఉన్న మాత్రలు శనివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే.! కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కడారి దీప్తిని ప్రగతిశీల తల్లితండ్రుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల.రమణ, రాష్ట్రా మహిళా కార్యదర్శి ఎల్. మాధవి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కోట అనితతో కలిసి పఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందని, వారికి రక్షణ కల్పించాలని,మళ్ళీ ఇటువంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని తెలియజేశారు.విద్యార్థిని దీప్తి ఆరోగ్యం గురించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని దీప్తీ తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైరా స్కూల్ పేరెంట్స్ కమిటీ గొల్లమందల శ్రీనివాస రావు, ముత్యాల రాజు, నల్లగట్ల రామారావు, స్వేరోస్ జిల్లా కమిటీ అధ్యక్షులు నారపోగు ఉదయ్, గోల్లమందల రాజు కూడా పాల్గొన్నారు.

# సంఘానికి నిస్వార్థంగా పని చేయాలి

## ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘానికి,టీఎన్జీవో యూనియన్ అండగా ఉంటది అఫ్జల్ హసన్

**(ఖమ్మం-విజయం న్యూస్)**

నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘానికి,టీఎన్జీవో సంఘం ఎప్పుడు ఉండగా ఉంటోందని యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్ అన్నారు. ఖమ్మం నగరంలోని జడ్పి హాల్ లో నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బిక్కురమణ ల అధ్యక్షతన ఆదివారం జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిధిలుగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్.అఫ్జల్ హసన్,కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్,టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అఫ్జల్ హసన్ మాట్లాడుతూ నా దృష్టిలో ప్రభుత్వ ఉద్యోగులందరూ ఒక్కటే.ఉద్యోగులకు ఏ సమస్య ఉత్పన్నమైన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.తొలుత నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘానికి నూతనంగా ఎన్నికయిన అధ్యక్ష,కార్యదర్శులు బిక్కురమణలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా టీఎన్జీవో సంఘం నూతన కార్యవర్గం అనతికాలంలోనే రాష్ట్ర



వ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు.అట్టి పనితీరుకు రాష్ట్ర నాయకత్వం మామిళ్ళ రాజేందర్,రాయకంటి ప్రతాప్ ల మన్ననలను పొందిందని చెప్పారు. ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.మీ పరిధిలో లేని అంశాలను టీఎన్జీవో నాయకత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఉద్యోగ సంఘాల పేరుతో సహచర ఉద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసే పద్ధతికి చమరగీతం పాడాలన్నారు.సంఘం పేరుతో,హౌసింగ్ సొసైటీ ల పేరు తో రూ.లక్షలు వసూలు చేస్తూ ఉద్యోగులను దోచుకుని తింటే సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యోగులను మోసం చేసే నాయకుల పని పట్టేవరకు నిద్రపోనని స్పష్టం చేశారు. ఇటువంటి దూరగతాలకు చెల్లుచీటి పడే సమయం ఆసన్నమైందన్నారు.ఉద్యోగులందరూ ఐక్యతతో పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు డీఏ,హెచ్ఆర్ఏ లు మరియు సరైన సమయంలో జీతాలు వచ్చేలా టీఎన్జీవో రాష్ట్ర నాయకత్వం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి టీఎన్జీవో యూనియన్ కృషి చేస్తోందన్నారు.టీఎన్జీవో,ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘానికి జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలు ఉన్నాయని తెలిపారు. వారి సహకారం తో యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.అనంతరం టీఎన్జీవో జిల్లా కార్యదర్శి ఆర్.వి.ఎస్.సాగర్, టౌన్ అధ్యక్షులు నాగుల్ మీరా లు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కోటి లింగయ్య, సంఘం గౌరవ అధ్యక్షులు వెంకన్న, వసంతరావు, అలీ, బేగ్, అంజమ్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు నష్టపరిహారం ఎకరాకు రూ. లక్ష చెల్లించాలి

- **మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
- **చర్ల మండలం జీపీ పల్లిలో మిర్చి రైతులకు పరామర్శ**
- **నష్టపరిహారం చెల్లించకపోతే రైతుల పక్షాన ఆందోళనకు దిగుతామని హెచ్చరిక**

**(చర్ల/భద్రాద్రికొత్తగూడెం-విజయం న్యూస్):**

మిర్చి రైతులకు నష్టపరిహారం ఎకరాకు రూ. లక్ష చొప్పున చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. భద్రాచలం నియోజకవర్గంలో పొంగులేటి ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లోని గ్రామాలను నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా చర్ల మండలంలోని జీపీ పల్లిలో అకాల వర్షాలకు పంటనష్టపోయిన మిర్చి రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొంగులేటి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మిర్చి పంట వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి రాకముందే దెబ్బతినడం బాధకరం అని విచారం వ్యక్తం చేశారు. ఎకరాకు రూ. లక్ష చొప్పున రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. కల్లాల్లో ఉన్న మిర్చి సైతం పాడైపోయిందని వాపోయారు. కంటితుడుపు చర్యలతో సరిపెట్టుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల



పక్షాన ఆందోళనకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం తనవంతుగా కొంతమంది మహిళా కూలీలకు ఆర్థికసాయాన్ని అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఈ సందర్భంగా పొంగులేటి డిమాండ్ చేశారు.

# సమాజ స్థాపనకు ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు పాపన్న

భద్రాచలం, ఏప్రిల్ 2(విజయంన్యూస్)

హస్తినా పాలకుల వెన్నులో వణుకు పుట్టించిన తొలి తెలంగాణ తేజం గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించి తమ సమాజ స్థాపనకు తన ప్రాణాలను ఫణంగా పెట్టిన వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి అన్నారు. ఆదివారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశానుసారం కార్యాలయంలోని సిబ్బంది సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం ఆమె మాట్లాడుతూ బడుగు ,బలహీన, పేద ప్రజల పాలిట ఆపద్బాంధవుడు, క్షత్రియు డే కత్తి పట్టాలన్న సూత్రాన్ని ఓ యోధుడు మార్చాడు .సబ్బండ వర్ణాల బలగంతో రాజ్యాధికారం సంపాదించాడని ఆమె అన్నారు. రాజ్యాధికారం గురించి ఆలోచించడమే పాపమైన కాలంలో సింహాసనాన్ని అధిష్టించిన బహుజన చక్రవర్తి నవాబుల సుబేదారిగా మారిన అగ్రవర్ణ దోపిడీ వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన ధైర్యశాలి అని అన్నారు. 17వ శతాబ్దంలోనే తెలంగాణ గడ్డపై పోరు విత్తనాలు నాటిన విప్లవకారుడు, బలహీన వర్గ కుటుంబంలో పుట్టి రాచరిక పునాదులను కదిలించిన ధీరధాతుడు సర్వాయి పాపన్న గౌడ్ అని, తెలంగాణ పౌరుషాన్ని పోత పోసుకున్న సర్వాయి పాపన్న వరంగల్ జిల్లా కిలాషాపూర్లో జన్మించాడని తండ్రి చిన్నప్పుడే మరణించడంతో తల్లి సర్వమ్మే పాపన్న పెంచి, రాచరిక వ్యవస్థ నీడలో జమీందారులు ,జాగిర్దారులు, భూస్వామ్య దొరలు సాగిస్తున్న అరాచకాలను ప్రత్యక్షంగా చూసి, అతని కులవృత్తిని వదిలిపెట్టి ,ప్రజల కోసం మొత్తం బహుజన కులాలను ఏకం చేసి గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి, అగ్రకుల భూస్వాములు, వ్యాపారుల గడిలపై, దాడి చేసి ఆ సంపదను బహుజన పేదలకు పంచి ఇచ్చాడని, అలాగే గడిలో బందీలుగా మగ్గుతున్న అణగారిన కులాల ప్రజలను విడిపించి, చిన్నచిన్న సంస్థానాలను ఆక్రమించి రాజ్యాన్ని విస్తరించాడని, స్వయం సమృద్ధి కోసం ఎన్నో సంస్కరణలు చేశాడని, కుల వృత్తులను ప్రోత్సహించి వేలాది ఎకరాల్లో తాటి, ఈత, జీలుగు చెట్లను నాటించాడని, దక్కన్ సామ్రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి, గోల్కొండ కోటపై బహుజన స్వాతంత్ర బాగుటం ఎగరవేసిన సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, ఐటిడిఏ కార్యాలయం సిబ్బంది శ్రీనివాస్ ,భోజన్న ,జూమ్లాల్, భాస్కర్, నర్సమ్మ ,అనూష, పవన్ తదితరులు పాల్గొన్నారు.





# గుండెపోటుతో “సిపిఎంఎల్ ప్రజాపందా” నాయకుడు మృతి

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 2 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో సిపిఎంఎల్ ప్రజాపందా గ్రామ సీనియర్ నాయకులు పప్పుల వెంకన్న (58) ఆదివారం గుండెపోటు రావడంతో ఖమ్మం మమత ఆసుపత్రి తరలించగా వైద్య చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం మృతి చెందాడు మృతుడికి భార్య ప్రమీల, కుమారుడు సుభాష్ చంద్రబోస్, కుమార్తెలు సృజన, చిట్టి తదితరులు మృతుని అంత్రక్రియలు సోమవారం ఉదయం 11 గంటలకు పిండిప్రోలు గ్రామంలో జరుగుతాయని ఆయన కుమారుడు కొప్పుల సుభాష్ చంద్రబోస్ తెలిపారు సంఘటన తెలుసుకున్న గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు శోకసముద్రంలో మునిగిపోయారు



# భద్రాచలం నియోజకవర్గంలో పొంగులేటి పర్యటన

**(భద్రాచలం-విజయం న్యూస్) :**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం, భద్రాచలం మండలాల్లోని గ్రామాలను నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావ్ తో కలిసి సందర్శించారు. ఆయా గ్రామాల్లో ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురిని పరామర్శించి ఆర్థిక సాయాలను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల వివాహం చేసుకున్న నూతన జంటలను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.



# దాతలు సుఖ్యా కుటుంబాన్ని ఆదుకోవాలి

**- గుగులోత్ నరేష్ బాబు**

**ఏన్కూరు,ఏప్రిల్2 (విజయం న్యూస్)**

ఏన్కూర్ మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ గ్రామానికి చెందిన మాలోతు సుఖ్యా నాయక్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. కూలి పనులకు వెళ్లకపోతే ఆరోజు ఇంట్లో పస్తులు వుండే పరిస్థితి. ఈ విషయం తెలుసుకుని అదే గ్రామానికి చెందిన గూగుల్ నరేష్ బాబు తన వంతు సాయంగా ఆదివారం ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సుక్య కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయక్ భగవాన్ నాయక్ తండ యూత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# గంగపుత్ర (బెస్త) సంఘం జిల్లా కమిటీ నియామకం

## - ఖమ్మం జిల్లా గంగపుత్ర బెస్త సంఘం అధ్యక్షునిగా కన్నం ప్రసన్న కృష్ణ

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా గంగపుత్ర బెస్త సంఘం అధ్యక్షునిగా కన్నం ప్రసన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దేశ బోయిన మంగారావు, కోశాధికారిగా పెద్దపల్లి సుధాకర్‌లు ఏకగ్రీవ ంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు దేశబోయిన తిరుపతయ్య, మైసా పాపారావు, పెద్దపల్లి సోమయ్యలు తెలిపారు. అనంతరం వారితో ప్రమాణస్వీకారం చేయించారు.



తర్వాత జిల్లా అధ్యక్షులు జిల్లా నూతన కమిటీని ప్రకటించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఖమ్మం నగరంలోని అశోక ఫంక్షన్ హాల్ నందు జిల్లా గంగపుత్ర సంఘం సమావేశం జరిగింది. నూతన కమిటీని పలువురు నాయకులు అభినంది ంచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ గంగపుత్రులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షిం చారు. ఐకమత్యంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. చేపల వృత్తే జీవనాధారంగా బతుకుతున్న మత్స్యకారులైన గంగపుత్రులకు ప్రభుత్వం అన్ని విధాలా భరోసా అందించాలని వారు కోరారు. చెరువులపై హక్కు గంగపుత్రులకి ఉంటుందని స్పష్టం చేశారు. గంగపుత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మల్లేశం, గుడిబోయిన దర్గయ్య, పెద్దపల్లి సోమయ్య, వడ్డేబోయిన వెంకన్న, మైస శంకర్, భైరి కొమ్మాలు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా చేతి కృష్ణ, కీర్తి శ్రీనివాస్, సింగు శ్రీనివాస్, పిల్లి సుదర్శన్, గుండా మల్లయ్య, లక్కం బక్కయ్య, సంయుక్త కార్యదర్శులుగా కందరబోయిన కొండలరావు, జిరిపురపు అంజయ్య, పెద్దపల్లి దుర్గేష్, వడ్డేబోయిన బిక్షపతి, కందరబోయిన రామచంద్రయ్య, భూతం సత్యనారాయణ, ప్రచార కార్యదర్శులుగా అంబటి మట్టయ్య, కుడుముల సత్యనారాయణ, నరుగుల మురళీకృష్ణ, దేశబోయిన నాగేశ్వరరావు, దేశ బోయిన శ్రీనివాసరావు, కంభం శేషయ్య మరియు గౌరవ సలహాదారులు గా పాకాల ఉపేందర్ దేశ బోయిన తిరుపతయ్య చెరుకు వెంకటేశ్వర్లు పిల్లి బయన్న లను నియమించారు. అదేవిధంగా జిల్లా గంగపుత్ర యూత్ కమిటీ అధ్యక్షుడిగా చంద్రగిరి వేణు, ఉపాధ్యక్షులుగా చింతల వెంకన్న, అంబటి రఘుబాబు, ప్రధాన కార్యదర్శిగా దేశబోయిన సురేష్, సంయుక్త కార్యదర్శులుగా సింగారపు సాయి, పూస కిరణ్ ప్రచార కార్యదర్శిగా జీజుల రోహిత్, పెద్దపల్లి శ్రావణ్, మరియు కోశాధికారిగా మోసం యుగంధర్ లను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు కన్నం ప్రసన్న కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన గంగపుత్ర సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.



# పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

## ఎంఈఓకే. వెంకటేశ్వర్లు

**కామేపల్లి ఏప్రిల్ 02 (విజయం న్యూస్)**

కామేపల్లి మండలంలో పదో తరగతి పరీక్షల నిర్వాణ కోసం మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి కే. వెంకటేశ్వర్లు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకామేపల్లి లో 187,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముచ్చర్ల జాస్తి పల్లి లో 176 విద్యార్థులు పరీక్షలు రాసేందుకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి సెంటర్ నందు 8 రూములు పది మంది ఇన్విజిలేటర్లు. చీఫ్ సూపర్డెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ నియామకం చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి పోలీసు బందోబస్తుతో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద నిత్యం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



# 36 ఏళ్ల తర్వాత కలిసిన బాల్య మిత్రులు

**ఏన్కూరు,ఏప్రిల్2 (విజయం న్యూస్)**

ఏన్కూరు మండలంలోని తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన బాల్య మిత్రులు 36 ఏళ్ల తర్వాత ఖమ్మం గ్రాండ్ గాయత్రి హొటల్లో ఆదివారం కలుసుకున్నారు. తమ చిన్ననాటి బాల్య స్మృతులను గుర్తు చేసుకుని ఒకరికొకరు మధురానుభూతులను పంచుకొన్నారు. ఉదయం సాయంత్రం ఆటపాటల ద్వారా ఆనందంగా గడిపారు. ఇదే విధంగా ప్రతి ఏడాది కలవాలని నిర్ణయించు కున్నారు. మొత్తం 64 మందికి 50 మంది హాజర య్యారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రులు బొర్రా తిర పయ్య,, మిట్టపల్లి సతీష్, తూము జగ్గయ్య, గణాచారి మోహన్రావు, జంగం సత్యం, షేక్ ఇమామ్, గణాచారి రవీంద్ర, బుచ్చయ్య, చాత్రు చరణ్,వీరారెడ్డి, నరసింహా రావు, కృష్ణారావు, లాలయ్య, వెంకటేశ్వర్లు పాపారావు, జ్యోతి, సుజాత, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో పార్టీ కార్యక్రమాలు ముమ్మరంగా చేయాలి

## జిల్లా అధ్యక్షుడికి సూచించిన పీసీసీ అధ్యక్షుడు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లాలో పార్టీ కార్యక్రమాలను ముమ్మరం చేయాలని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్ సూచించారు. ఆదివారం హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన ఎక్సిక్యూటివ్ మీటింగ్ లో ఖమ్మం జిల్లా నుండి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్రవ్యవహారాల ఇంచార్జ్ మాణిక్యారావు ఠాక్రే, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడ్ని జిల్లా అధ్యక్షుడు, నగర అధ్యక్షుడు కలిసి మాట్లాడారు. కాగా ఆయన ఈ నెల రోజుల పాటు జరిగే కార్యక్రమాలను జయప్రదం చేయాలని సూచించారు. ఖమ్మంలో అద్భుతంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు.

# ఖమ్మంలో ఎంపీ నామ నాగేశ్వరరావు విస్తృత పర్యటన



## పలు కుటుంబాలకు పరామర్శ - ఓదార్పు

**ఖమ్మం, ఏప్రిల్ 2 (విజయం న్యూస్):**

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు.ఈసందర్భంగా పలు కుటుంబాలను పరా మర్శించారు. ఖమ్మం మోతీ నగర్ కు చెందిన గౌరిశెట్టి వినయ్ ఇటీవల మృతి చెందగా వారింటికి వెళ్లి రాజ్యసభ ఎంపీలు బండి పార్థసారధి రెడ్డి, వద్దిరాజు రవిచంద్రతో కలసి వినయ్ చిత్ర పటానికి పూల మాల వేసి, నివాలర్పించారు. ఈ సందర్భంగా వినయ్ తల్లిదండ్రులు గౌరిశెట్టి వెంకటేశ్వరరావు, సుజాత తదితరులను పరామర్శించి, ఓదార్చారు. అనంతరం ఖమ్మం మమత హాస్పిటల్ రోడ్డు లోని కొల్లి శ్రీధర్ ఇంటికి వెళ్లి శ్రీధర్ చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి,సంతాపం తెలిపారు .అనంతరం శ్రీధర్ కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పిం చారు .వారి ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ కొత్తపల్లి నీరజ, కొల్లి వెంకటేశ్వర్లు, మోరంపుడి ప్రసాద్, జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఉప్పునూతల నాగేశ్వర రావు,నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, కృష్ణ ప్రసాద్, భార్గవ్ పాల్గొన్నారు.

# సత్తుపల్లి జామే మజీద్‌లో ముస్లిం సోదరులకి ఇఫ్తార్ విందు ఇచ్చిన మానవతారాయ్

**సత్తుపల్లి ఏప్రిల్ 2 (విజయం న్యూస్):**

సత్తుపల్లి పట్టణ పరిధిలోని ముస్లిం సోదరులకు జామే మజీద్ లో ఆదివారం సాయంత్రం రంజాన్ మాసం పురస్కరించుకొని ముస్లిం సోదరులతో కలిసి కోటూరి మానవతారాయ్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకి మానవతారాయ్ ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సందర్భంగా కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ, అల్లాహ్ దయ వలన రంజాన్ మాసపు ఉపవాసాల దీక్షలు చల్లగా జరగాలని కోరుకున్నారు,.మజీద్ లో అందరినీ కలుసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో , పజిల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు కృష్ణ, మనుకొండ మధు, పలువురు కాంగ్రెస్ నాయకులు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు..





# ఉపాధ్యాయులు సూచించిన సన్మార్గంలో ప్రయాణించాలి

**ఏన్కూరు, ఏప్రిల్ 2 (విజయం న్యూస్)**

విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన సన్మార్గంలో ప్రయాణించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పీసీసీ సభ్యులు నియోజకవర్గ నాయకులు దారావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. ఆదివారం ఏన్కూరు గురుకుల పాఠశాల పదవ తరగతి 76 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ కృషి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండే నైతిక విలువలను అలవర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఎంసి చైర్మన్ అంజన్ కుమార్ యాదవ్, తిమ్మారావుపేట ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్, నాయకులు ఉప్పెర్ల ఆనంద ప్రసాద్, తాళ్లూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ పేటలో ఇంటింటికి తెలుగుదేశం

**ఏన్కూర్, ఏప్రిల్ 2 (విజయం న్యూస్)**



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాలతో ఖమ్మం పార్లమెంట్ పరిశీలకులు కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని టిఎల్ పేట గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు కరపత్రాలను పంచుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిపారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు ఆర్ఎం రామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు కొనకంచి రామకృష్ణ, సూర్యనారాయణ, జుజ్జూరి ప్రసాద్, కోపెల రామారావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి తెలంగాణ..

- **కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీకి బలం..**
- **నియోజకవర్గానికి 1000 కోట్లు నిధులు...**
- **అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు...**

**చంద్రుగొండ ఏప్రిల్ 02(విజయం న్యూస్) :**

బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమని అశ్వరావుపేట శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం అయ్యన్నపాలెం గ్రామంలోని లక్ష్మిగార్డెన్స్ నందు జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎంపీ నామ నాగేశ్వరరావు తో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత పార్టీ జెండాను డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషణం ఆవిష్కరించారు. అనంతరం జరిగిన పార్టీ కార్యకర్తల సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత నాలుగేళ్లలో చంద్రుగొండ మండలానికి 4400 మంది ఆసరా పింఛన్లు మంజూరు చేయడం జరిగిందని, 92 మంది రైతు కుటుంబాలకు రైతు బీమా క్రింద రూ 4. 62 కోట్లు అందజేయడం జరిగిందన్నారు. కళ్యాణలక్ష్మి పథకం క్రింద రూ 8.32 కోట్లు లబ్ధిదారులకు నేరుగా అందించామన్నారు. రూ 3.5 కోట్లుతో సీసీ రోడ్ల సైతం మంజూరు చేశామన్నారు. అర్హత కలిగిన ప్రతి పేద గిరిజన




కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా మిగిలిన ఇతర వర్గాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లనుమంజూరు చేస్తామన్నారు.ప్రతి కార్యకర్త కుటుంబాన్ని అన్నివేళలా కాపాడుకుంటామన్నారు. కార్యకర్తల కష్టం మీదనే ప్రభుత్వం నడుస్తుందని, ప్రతి కార్యకర్త సంక్షేమమే మా ధ్యేయమన్నారు.

**తెలంగాణపై కేంద్రం చిన్నచూపు...**

**ఖమ్మం పార్లమెంటు సభ్యుడు నామా నాగేశ్వరరావు...**

తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వానికి చిన్న చూపు ఉందని ఖమ్మం పార్లమెంటు సభ్యుడు నామ నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణకు రావాల్సిన ఫ్యాక్టరీలను ఇతర రాష్ట్రాలకు బిజెపి ప్రభుత్వం తరలిస్తుందని ఆరోపించారు. జీఎస్టీ పేరుతో పేదలపై భారం కేంద్ర ప్రభుత్వం మోపుతుందన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాలలో భూగర్భ జలాలు తగ్గుతుంటే



కేవలం తెలంగాణ రాష్ట్రంలోనే పెరుగుతున్నాయని ఇది ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పతనమన్నారు. తెలంగాణలో రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడంతో పాటు, ప్రతి రైతు కుటుంబానికి రైతుబంధు అమలు చేస్తుందన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలలో అమలు కావడంలేదని,కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కాపీ కొట్టి దొడ్డిదారిలో అమలు చేయాలని చూస్తుందని ఆరోపించారు. ఈ సమ్మేళనంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ రావు రాజేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శి దారా వెంకటేశ్వరరావు, ఉపతల ఏడుకొండలు, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, బోయినపల్లి సుధాకర్ రావు, సయ్యద్ రసూల్, భూపతి శ్రీనివాసరావు, భూపతి రమేష్, జడ వెంకయ్య, గాదె శివప్రసాద్, దొడ్డకుల రాజేశ్వరరావు, పైడి వెంకటేశ్వరరావు, నల్లమోతు వెంకటనారాయణ, చిద్దెళ్ళ పవన్ కుమార్, సూరా వెంకటేశ్వరరావు, వంకాయలపాటి బాబురావు, పొన్న అంజన్ రావు, బానోతు రన్య,గుగులోత్ సునీత, బానోత్ కుమారి, బుక్య రాజి, పూసం వెంకటేశ్వర్లు, గాదె లింగయ్య, బానోత్ బీలు, ఎండి ఇమామ్, సత్తి నాగేశ్వరరావు మద్దిరాల చినపిచ్చయ్య, బాటి రామారావు, శ్రావణ్, శ్రీకాంత్, హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలి.. ఎమ్మెల్సీ తాత మధు

- **నిరంతరం ప్రజలతో ఉండి ప్రజలకు కోసం పాటుపడే వ్యక్తి పక్షాన నిలబడి రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి**
- **రైతుల పక్షపాతం ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం కేసీఆర్ ని రాబోయే ఎన్నికల్లో దీవించాలి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర**
- **ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీపై మా నాయకులపై ఆరోపణలు సరికాదు మాపై వస్తున్నా ఆరోపణలుకు మేము బహిరంగ చర్చకు సిద్ధం ఎమ్మెల్సీ తాతామధు**
- **కుల మత రాజకీయాలు ముసుగు రాజకీయాలు చేస్తున్న వ్యక్తులను నమ్మొద్దు ఎమ్మెల్యే సండ్ర**
- **గత ఎన్నికల్లో డిపాజిట్లు దక్కని వారు నాపై ఆరోపణలు చేయటం విడ్డూరంగా ఉంది దమ్ముంటే మీ నాయకుడు పక్షాన నిలబడి సత్తుపల్లిలో పోటీ చేసి గెలవాలి ఎమ్మెల్యే సండ్ర**



**సత్తుపల్లి ఏప్రిల్ 2 (విజయం న్యూస్):**

ప్రజలకు మంచి చేసే వ్యక్తులను సత్తుపల్లి ప్రజలు వివేకవంతులు మంచి చేసే వ్యక్తిని రాబోయే ఎన్నికల్లో ఎన్నుకుంటారని జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు, ఆదివారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో వాసు రెడ్డి నందు ఫంక్షన్ హాల్ నందు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం సభలో జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తాతా మధు మాట్లాడుతూ, ప్రజలకు మంచి చేసే వారి పక్షాన నిలవాలని సత్తుపల్లి ప్రజలు వివేకవంతులని, ఇప్పటికే సండ్ర వెంకట వీరయ్య హాట్రిక్ విజయాలు అందించిన సత్తుపల్లి ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు, వచ్చే నవంబర్, డిసెంబర్ నెలలో అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యకి మూడు విజయాలతో పాటు నాలుగో విజయం అందించాలని, సత్తుపల్లి గడ్డ పై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఖమ్మం జిల్లాలో బీ ఆర్ఎస్ పార్టీ పైన స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పైన ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై మేము బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని, ధైర్యం ఉంటే మాపై ఆరోపణలు నిరూపించడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు, జిల్లాలో కొందరు సీతారామ ప్రాజెక్టుపై నీళ్ల రావు అని నిరాధారా ఆరోపణలు చేయటం, మీటింగ్ స్టేజి పైన ఆరోపణ చేయటం స్టేజి దిగిన తర్వాత కాంట్రాక్టులు



దక్కించుకోవడం ఫ్యాషన్ గా మారిందన్నారు, అనంతరం రాజ్యసభ సభ్యులు, బండి పార్థసారథి రెడ్డి మాట్లాడుతూ, రాత్రింబవలు తేడా లేకుండా ప్రజా శ్రేయ కోసం నిరంతరం కష్టపడే మంచి నాయకుడు సండ్ర వెంకట వీరయ్య రానున్న ఎన్నికల్లో సండ్ర వెంకట వీరయ్య తో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఆశీర్వదించాలని ఆయన కోరారు, రాజ్యసభ సభ్యులుగా సత్తుపల్లి నియోజకవర్గానికి అనేక నిధులు



కేటాయిస్తామని సత్తుపల్లి అభివృద్ధికి తన శక్తి మేరకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు, గడిచిన 15 సంవత్సరాల నుంచి సండ్ర వెంకట వీరయ్య పై ఎలాంటి అవినీతి ఆరోపణలు లేవని మంచి చేసే వ్యక్తి పక్షాన మీరందరూ ఉండి సండ్ర వెంకట వీరయ్య గెలుపుకి కృషి చేయాలని ఆయన కోరారు, ఈ ఆత్మీయ సమ్మేళనాలు తో పల్లెల్లో పండగ వాతావరణం నెలకొన్నాయి, కొత్త సాంప్రదాయానికి తెర తీసినా ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కృతజ్ఞతాభినందనలు తెలిపారు, అనంతరం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల పక్షపాతిగా రైతులకు పెద్దపీట వేసి, రైతుబంధు రైతు బీమా తో పాటుగా నిన్న మొన్న వర్షాలు కు దెబ్బతిన్న పంటలకు రైతు సోదరులకు,పాటు గా కౌలు రైతు సోదరులకు కూడా 10,000 ఆర్థిక సహాయం అందించటం గొప్ప విశేషం, అన్నారు, బిజెపి, ఇతర రాజకీయ పార్టీలు మీ వద్దకు వచ్చినప్పుడు వారి వారి రాష్ట్రాలలో అభివృద్ధిని వివరించమని అడగండి ప్రశ్నించండి అని అన్నారు, కేంద్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల పైన మోయలేని భారం మోపిందని పెట్రోల్ గ్యాస్ ధరలు సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోయాయన్న, సత్తుపల్లి ప్రజలు మీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పక్షాన నిలిచి సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కృషిచేసి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కృతజ్ఞత పూర్వకంగా వ్యవహరించాలని ఆయన కోరారు, అనంతరం స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, గత 15 సంవత్సరాల నుంచి సత్తుపల్లి ప్రజలు నా వ్యక్తిత్వాన్ని నా విలువలను గుర్తించినారు కాబట్టే మూడుసార్లు విజయాలు అందించారు అని, గత రెండు ఎన్నికల్లో కనీసం డిపాజిట్లు రాని వ్యక్తి నాపై ఆరోపణలు చేయటం విడ్డూరంగా ఉందని, కులం ఒకటైతే వేరే కులం పేరు చెప్పి గెలవలేదని, నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తూ అందరిని కలుపుకుపోతున్నానని, ఏ మతానికో ఏ కులానికో పక్షాన నేను ఎప్పుడూ నిలవలేదని ఆయన అన్నారు, పక్క రాష్ట్రంలో కోడిపందాలకు ,పేకాటలకు వెళ్ళేది మీరే, నేను ఏనాడు పేకాటకు కానీ, కోడిపందాలు కానీ, వెళ్లలేదని, వెళ్లినవారు ఎవరైతే ఉన్నారో వారి వీడియోలు నా దగ్గర ఉన్నాయి సమయం సందర్భం వాటిని ప్రజలకు వివరిస్తామన్నారు, ఎలాంటి తప్పు చేయలేదని అసాంఘిక కార్యక్రమాలకు నేను పాల్పడనని మీకు దమ్ముంటే ధైర్యం ఉంటే వచ్చే ఎన్నికల్లో మీ నాయకుడు పక్షాన సత్తుపల్లిలో పోటీ చేసి గెలవాలని ఆయన కోరారు, మీ పైన విశ్వసనీయత లేకపోవటంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మీకు స్థానిక గా స్థానం కల్పించలేదని గుర్తుపెట్టుకోవాలని, ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా డిసియమ్ యస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జడ్పిటిసి సభ్యులు కూసం పూడి రామారావు, ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, యాగంటి శ్రీనివాసరావు, జడ్పిటిసిల మండల అధ్యక్షులు తుంబురు కృష్ణారెడ్డి, సర్పంచ్ సంఘం మండల అధ్యక్షుడు మందపాటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి సొసైటీ చైర్మన్ కృష్ణయ్య, గంగారం సొసైటీ చైర్మన్ మందపాటి వెంకటరెడ్డి, శ్రీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, పెనుబల్లి ఎంపీపీ అక్కినేని అలేఖ్య , పెనుబల్లి జడ్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్రావు, కల్లూరు మండల టిఆర్ఎస్ అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పిటిసి సభ్యులు కట్టా అజయ్ బాబు, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, సర్పంచులు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.